సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 13, నవంబర్ 2024 పేజీలు - 8


# వాడపల్లి చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



దామరచర్ల, మేజర్‌న్యూస్ : ప్రస్తుతం వరి సీజన్‌లో భాగంగా ఇతర రాష్ట్రాల నుండి వడ్ల రవాణాను తెలంగాణలోకి అనుమతించకుండా వాడపల్లిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ను మంగళవారం నల్గొండ ఎస్పీ శరత్ చంద్రపవార్ తనిఖీ చేయడం జరిగినది. ఈ సమయంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, వాడపల్లి ఎస్ఐ హరికృష్ణ ఇతర శాఖలకు చెందిన ఉద్యోగులు కలరు.

# జపాన్ దేశ పర్యటనలో గుత్తా సుఖేందర్ రెడ్డి





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

జపాన్ దేశ పర్యటనలో భాగంగా మంగళవారం టోక్యోలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి.నరసింహా చార్యులు. తెలంగాణ రాష్ట్ర శాసన బృందంతో పాటుగా నివాళులర్పించిన సిక్కిం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్. ఏర్పాట్లు చేసి వెంట ఉన్న ఇండియన్ ఎంబసీ సెక్రటరీ ఇన్ జపాన్. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగిన 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం స్టడీ టూర్‌లలో భాగంగా న్యూజిలాండ్ దేశంలో పర్యటించి అనంతరం జపాన్ చేరుకున్న తెలంగాణ లేజిస్లేచర్ బృందం.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

8లో

# హాలియా మార్కెట్ యార్డ్ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఉన్న ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. సరైన తేమ శాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాలియా పరిధిలో కోతలు ఎప్పుడు పూర్తవుతాయని రైతులు ప్రైవేటు మిల్లులు, కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువెళ్తున్నారా ? ఈ ప్రాంతంలో ఏ రకం ధాన్యం ఎక్కువగా పండుతున్నదని ? జిల్లా కలెక్టర్ అడిగారు. ఈ ప్రాంతంలో సన్నధాన్యం ఎక్కువగా పండుతుందని, డిసెంబర్ 15 నాటికీ కోతలు పూర్తవుతాయని, ప్రైవేటు మిల్లులకు కూడా రైతులు ధాన్యాన్ని తీసుకువెళ్తారని హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, రైతులు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. మహేంద్ర రకం దాన్యం త్వరగా తేమ శాతం తగ్గడం లేదని, ధాన్యం ఉత్పత్తి తక్కువగా వస్తున్నదని, అందువల్ల ఈ విషయంపై ఒక నిర్ణయం తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్‌తో విజ్ఞప్తి చేసారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న బిపిటి, మహేంద్ర, ఇతర అన్ని రకాల ధాన్యాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అంతేకాక తేమ శాతాన్ని సైతం పరిశీలించారు. కాగా మార్కెట్‌కు వచ్చిన ఎక్కువ శాతం దాన్యం పూర్తి నాణ్యత ప్రమాణాలు లేకుండా రావడం గమనించి, చేత్తా, తాలు లేకుండా, శుభ్రంగా ఆరబెట్టి తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని, ఒకవేళ సరైన తేమ శాతంతో ధాన్యం కేంద్రాలకు వస్తే వెంటనే కొనుగోలు చేయాలని, అనవసరంగా జాప్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఎంతమంది హమాలీలు ఉన్నారని ఎన్ని లారీలు ఉన్నాయని ? అడిగి తెలుసుకోగా, 30 మంది హమాలీలు ఉన్నారని, అవసరం బట్టి లారీలను ఏర్పాటు చేస్తున్నామని కాంట్రాక్టర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వచ్చేవారం ఎక్కువగా ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున, ఎక్కువ లారీలనుఏర్పాటు చేయాలని, అలాగే 60 మంది హమాలీలను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ హాలియా మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వ ను తనిఖి చేశారు. ఆరవ వార్డులో 95 గృహాలకు గాను, ఇప్పటివరకు 34 గృహాల సర్వే పూర్తి చేయడం జరిగిందని ఎన్యుమరేటర్ కృష్ణవేణి జిల్లా కలెక్టర్ కు తెలుపగా, సర్వే తీరును పరిశీలించిన అనంతరం ఆమె సంతృప్తి వ్యక్తం చేసి సర్వే బాగా చేస్తున్నారని అభినందించారు. అనంతరం ఆమె ఊట్కూరు గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమను పరిశీలించారు. కొనుగోలు చేసి మిల్లులకు పంపించేందుకు బ్యాగులలో

మిగతా 3లో

# నవంబర్ 16న నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం ఆవిష్కరణ

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ప్రచురించిన నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం గ్రంధాన్ని ఈనెల 16వ తేదీ శనివారం ఉదయం నల్లగొండ పట్టణంలోని నాగార్జున డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించను న్నారు. తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, పర్యాటక ప్రదేశాలు, జాతరలు, పండుగలు, వైద్య ఆరోగ్య వ్యవసాయ పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి మొదలైన అంశాలపై తెలంగాణ సారస్వత పరిషత్తు వెలువరిస్తున్న సమగ్ర స్వరూప గ్రంథాల పరంపరలో ఈనెల 16వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం ఆవిష్కృతం కానుంది. నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే కార్యక్ర మంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి గ్రంథాన్ని ఆవిష్కరిస్తారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య సూర్య ధనుంజయ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ, సమాచార, పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు కన్నెకంటి వెంకటరమణ, నాగార్జున డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, ప్రముఖ సాహితీవేత్త డా. శ్రీరంగాచార్య, డా. తండు కృష్ణ చైతన్య, డా. బండారు సుజాత శేఖర్, పున్న అంజయ్య, డా. భిన్నూరి మనోహరి, డా.సాగర్ల సత్తయ్యలు అతిథులుగా హాజరవుతారు. సారస్వత పరిషత్తు ఇప్పటివరకు జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూలు, రాజన్న సిరిసిల్ల, వనపర్తి, నిజామాబాద్, సిద్దిపేట, ఆదిలాబాద్, మంచిర్యాల, కామారెడ్డి, కరీంనగర్ తదితర జిల్లాల సమగ్ర స్వరూప గ్రంథాలను అందుబాటులోకి తెచ్చింది. మరికొన్ని జిల్లాల సమగ్ర స్వరూపం ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్నాయి. ఈ సంపుటాలు పూర్తయితే వివిధ రంగాల్లో తెలంగాణ విశ్వరూపం ప్రదర్శితమయ్యే

మిగతా 3లో


సూర్య విలేకరులు కావలెను
నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ టౌన్, మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ అర్బన్, మిర్యాలగూడ డివిజన్, కనగల్, చిట్యాల, నార్కట్‌పల్లి, గట్టుప్పల్ మండలాల్లో విలేకరులుగా పనిచేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.
సంప్రదించవలసిన నెంబరు
దోసపాటి సత్యనారాయణ
ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

సూర్య



## ఉచిత మెగా పశువైద్య శిబిరం



గుండాల మండలంలో వెల్మజలా గ్రామంలో పశుసంవర్ధకశాఖ, పశుగణాబివృద్ధి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో 312 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు మరియు 65 పశువులకి చుడి పరీక్షలు నిర్వహించి మందులని అందజేయడం జరిగింది,కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డా యాకుబ్ వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్ పాల సెంటర్ చైర్మన్ ఎనగందూల యాదగిరి గోపాలమిత్రలు వంగూరి గోవింద్, కృష్ణ, శ్రీను, నరేశ్, సోమశేఖర్ గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మన్నెం బిక్షంకు సన్మానం, అభినందనలు తెల్పిన మిత్ర బృందం




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సిపిఎం పార్టీలో మూడవ సారి కార్యదర్శిగా ఎన్నిక కావటం అయినా అదృష్టం. మన్నెం బిక్షం, సర్వారం సర్పంచ్‌గా 5సంవత్సరంలు గ్రామంను అభివృద్ధి చేసి ఆ మండలంలో ప్రజలు మన్ననలు పొంది మండలం లో పార్టీని అభివృద్ధి చేయటంలో అయినా చేసిన కృషి ఎనలేని దాని సిపిఎం పార్టీ నల్గొండ నాయకుడు కందుల. అశోక్ అన్నారు. అయినా మాట్లాడుతూ బిక్షం మూడవ సారి కార్యదర్శి గా ఎన్నిక అయినా అభివృద్ధి కి నిదర్శనం అని చెప్పవచ్చు ఈ రోజు అశోక్ మిత్ర బృందం స్టేడియంలో వాకింగ్ అసోసియేషన్ వారు సన్మానం, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వయ్య సైదులు, డిసియమ్ వెంకన్న, కర్ణుకర్ రెడ్డ్, కోటి, అంజయ్యలు ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో సెయద్, సిరాజ్‌లు పాల్గొన్నారు.

## పాఠశాల పనితీరుపై ఎంఈఓ పరిశీలన



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : గరిడేపల్లి మండలంలోని సర్వారం యుపిఎస్ పాఠశాలను మంగళవారం మండల విద్యాధికారి శత్రు నాయక్ సందర్శించారు. విద్యాశాఖ అమలుపరుస్తున్న ఫౌండేషన్ ఆఫ్ లాంగ్వేజ్ మెమరీకల్స్ మాదిరి పాఠం ను ఉపాధ్యాయులు పిల్లలకు చెప్పే విధానాన్ని పరిశీలించారు. దాతలు అందించిన టీవీ వాటర్ ఫిల్టర్ వాటర్ ట్యాప్‌లను పెట్టించి పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పై చేయు విధానం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మేకల రాజారావు, ఉపాధ్యాయులు సైదులు, కె.వెంకటేశ్వర్లు, గోవిందు, అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## కుల ఘన సర్వే సజావుగా జరగాలి : తుమ్మల వీరారెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వేలో ఏన్యూమనేటర్ల కు ఎలాంటి ఆటంకాలు లేకుండా క్షేత్రస్థాయిలో ఒత్తిడి తగ్గిస్తూ సంఖ్య పెంచాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక ఏన్యూమనేటర్ల 175 ఇండ్లు ఇచ్చిన సమయంలో చేయడం సాధ్యం కాని పరిస్థితి ఉందన్నారు. ప్రైమరీ స్కూల్ టీచర్స్, అంగన్వాడి, ఆశ, ఐకెపి వివోఏ ఆర్‌పి, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ సిబ్బందికి మాత్రమే డ్యూటీలు వేశారని, క్షేత్రస్థాయిలో ఏన్యూమనేటర్ల సంఖ్య పెంచి ఒత్తిడి తగ్గించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఇంటికి 30 నుండి 40 నిమిషాలు సమయం పడుతుందని, ప్రతిరోజు 10 కుటుంబాలు, సెలవు రోజుల్లో 20 కుటుంబాలు సర్వే చేయాలని ఒత్తిడికి గురి చేయడం సరికాదని అన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు పాఠశాల నిర్వహించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించిన తర్వాత మాత్రమే సర్వేకు వెళ్లాలంటూ ఆదేశాలిస్తున్నారని కానీ ఇది క్షేత్రస్థాయిలో అమలు సాధ్యం కావడం లేదని అన్నారు. అనారోగ్యం ఇతర కారణాలతో ఒకరోజు సర్వేలో పాల్గొనక పోయిన షోకాజు నోటీసు లు ఇస్తామంటూ బెదిరిస్తూ ఆందోళనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేకు ప్రతి కుటుంబానికి ఎంత రెమ్యునరేషన్ ఇస్తారో వెల్లడించాలని కోరారు. సర్వేకు ప్రజలందరూ సహకరించేలా ప్రభుత్వం విస్తృత ప్రచారం చేయాలని కోరారు. కొందరు వివరాలు చెప్పుకోవడానికి నిరాకరిస్తున్నారని మరికొందరు ఏన్యూమనేటర్ల ను అవమానిస్తున్నారని తెలిపారు. మరోవైపు కొందరు నేతలు సర్వేకు వచ్చిన అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ హామీలపై నిలదీయాలంటూ ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. ఇలాంటి ప్రతికూల పరిస్థితులను ఎదురుకోవడానికి ఏన్యూమనేటర్లకు ప్రభుత్వం తగిన ప్రోత్సహం కల్పించాలని సూచించారు. వ్యవసాయ పనుల సీజన్, పండుగలు, పెళ్లిళ్లు ఎక్కువగా ఉన్నందున అదనంగా హైస్కూల్ టీచర్లను, కొద్ది మంది మాత్రమే ఆశ అంగన్వాడి వివో ఏ ఆర్పీలకు మాత్రమే డ్యూటీలు వేశారని మిగతా వారికి కూడా డ్యూటీలు వేసి ఏన్యూమనేటర్లను పెంచి ప్రతి ఒక్కరికి 100 ఇండ్లకు మాత్రమే సర్వే చేసే విధంగా సంఖ్యను పెంచి క్షేత్రస్థాయిలో ఒత్తిడి తగ్గించి సమగ్ర సర్వే సాఫీగా జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు ఏక రూప దుస్తులు అందజేత

### అందజేసిన కూకట్‌పల్లి సీఐ బత్తిని వెంకటేష్

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కూకట్‌పల్లి ఇన్స్పెక్టర్ బత్తిని వెంకటేష్ గౌడ్ పాఠశాల అభివృద్ధిలో భాగంగా ఆయనను సంప్రదించగా వెంటనే స్పందించి తాను చదువుకున్న పాఠశాలకు తన వంతు సాయంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఏక రూప దుస్తులు ఏర్పాటు చేశారు మంగళవారం వారి సోదరుడు బత్తిని బాల్ శెట్టి విద్యార్థిని విద్యార్థులకు అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కని ఆకర్షణీయమైన దుస్తులతో పాఠశాలకి విచ్చేసి మంచి విద్యబుద్ధులు నేర్చుకోవాలనే సదుద్దేశంతో మా సోదరుడు ఏకరూప దుస్తులు ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. ప్రత్యేక కాకుండా విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు పేరు తీసుకు రావాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలకుంట శ్రీనివాస్ దుస్తులు అందజేసిన సీఐ బత్తిని వెంకటేష్ గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ గోవిందమ్మ పాఠశాల ఉపాధ్యాయులు మునగపాటి వరమ్మ, మామిడి కవిత గ్రామస్తులు ధనంజయ్య, రమేష్ తదితరు పాల్గొన్నారు.

## ఓడ్లు తేమ లేకుండా కొనుగోలు చేయాలి

### పాలడుగు నాగార్జున

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : వరి తేమ లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర ప్రకటించాలి. వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి. నాంపల్లి మండల కేంద్రంలో ఉన్న మార్కెట్ యార్డులో వడ్ల కుప్పలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలలో దళారుల బెడద లేకుండా చూసి మద్దతు ధర ఇవ్వాలని వరి తేమ లేకుండా కొనుగోలు చేయాలని అన్ని వొడ్లను తీసుకోవాలని ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వస్తుందని అందుకే తేమా శాతం చూడకుండా కొనుగోలు చేసుకోవాలని ఓట్లు రైస్ మిల్లర్లతో మాట్లాడి త్వరగా లారీలు లారీలు వచ్చే విధంగా చూడాలని వర్షాలు వస్తే పట్టాలు లేక ఇబ్బందులు పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. మద్దతు ధర కల్పించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం) మహాసభల నిర్వహణ జరుగుతుందని అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గత కార్యక్రమాలని సమీక్షించుకొని భవిష్యత్ కార్యక్రమాలకు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాంపల్లి మండల కార్యదర్శిల నాంపల్లి చంద్రమౌళి మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పల్లేటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## కోత్త పెంటయ్య మృతదేహాన్ని సందర్శించిన పూస బాలకిషన్

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇంద్రపాల్ నగరం గ్రామానికి చెందిన కొత్త పెంటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకిషన్, వెంకటేశం మృతదేహాన్ని సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, నాయకులు మందడి గోపాల్ రెడ్డి, కోలుకులపెల్లి అంజయ్య, మిర్యాల వెంకన్న, మేకల నరేష్, మంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ ఆంజనేయ బిన్నీ రైస్ మిల్లులో

# అక్రమ పిడిఎస్ బియ్యం లారీ పట్టివేత

## చాకచక్యంగా పట్టుకుని పోలీసులు

## మండలంలో విచ్చలవిడిగా పిడిఎస్ బియ్యం కొనుగోలు




వలిగొండ, మేజర్‌న్యూస్ : అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని పట్టుకు న్నట్లు స్థానిక ఎస్సై వి.యుగేందర్ గౌడ్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో గల శ్రీ ఆంజనేయ బిన్నీ రైస్ మిల్‌లో అశోక లేలాండ్ లారీ నెంబర్ ఏపి22డబ్ల్యూ9699లో పిడిఎస్ బియ్యాన్ని లోడ్ చేస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. తెల్ల రంగు ప్లాస్టిక్ సంచుల్లో నింపిన 24 టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు, ఇట్టి బియ్యాన్ని రైస్ మిల్లు యజమాని పంతంగి రాజు తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా తన మిల్లులో నిల్వ ఉంచుకున్నట్లు ఆయన అంగీకరించారని కావున ఇట్టి విషయంపై పంచనామా చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వి.యుగంధర్ గౌడ్ తెలిపారు.

# బుడిగపాక మల్లమ్మకు నివాళు లర్పించిన పాశం గోపాల్ రెడ్డి



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండలంలోని చింతగూడెం గ్రామ పంచాయతీకి చెందిన బుడిగపాక మల్లమ్మ దశదిన కర్మ సందర్భంగా మంగళ వారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి చింతగూడెంలోని వారి నివాసానికి వెళ్లి బుడిగపాక మల్లమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చి ఆమె కుమారులు వెంకటయ్య, అశోక్, రామకృష్ణలను పరామర్శించి ఎల్లవేళలా వారికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అమరవాది ఇస్తారి, గిరి సతీష్, గిరి వెంకటయ్య,ముక్కామల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి




గుండాల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు గుండాల ఎస్ఐ బి సైదులు మంగళవారం నాడు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యక్తి ఈ మధ్యకాలంలో కూర్చున్న చోటునే చేయకుండా డబ్బులు సంపాదించాలి దొంగతనం చేయకుండా తెలివిగా దొంగతనాలు పాల్పడుతున్నారని దీనిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేయడం ఓటీపీ నెంబర్ చెప్పడం ఇతర వేరే మీ బంధువులు ఆపదలో ఉన్నారు డబ్బులు పంపియండి అని చెప్పడం సంబంధించి అధికారులు మాట్లాడుతున్నాం మీ వచ్చిన ఫోన్ నెంబర్ కు ఓటిపి వచ్చిన చెప్పండి మీకు సహాయం చేస్తాం అని అనేక రకాలుగా.

# రాష్ట్రస్థాయిలో సెయింట్ జోసెఫ్ విద్యార్థుల జయకేతనం



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : ఈనెల 8,9,10 తేదీలలో నెట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో అదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ పోటీలలో స్థానిక హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో విజయం సాధించారు. ఇందులో బాలికల జట్టు ప్రథమ స్థానం సాధించగా బాలుర జట్టు ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. బాలికల జట్టుకు బి కీర్తన,ఎండి సభానూర్, జె సుప్లవి రాజ్,ఎస్ కే రిజ్వానా, బి.కరుణ, పి.మహేశ్వరి, ఆర్ సింధు,బి పూజ, ఎస్కే మెహెక్, జే. దీక్షిత లు ప్రాతినిధ్యం వహించగా బాలుర జట్టుకు పి వెంకట సాయి,పృధ్వీరాజ్, నిఖిలేష్, మోహన్, స్వరూప్, నజీబ్, పవన్ కుమార్, లు ప్రాతినిధ్యం వహించారు. వీరిని నెట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ నల్లగొండ వారు అదేవిధంగా సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లలిత, సిస్టర్ క్లారా, నల్గొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి, పిఈటి కిరణ్ కుమార్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# సాగర్‌లో ఫారెస్ట్ అధికారులకు వైల్డ్ లైఫ్ మానిటరింగ్ ట్రైనింగ్



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : సోమవారం నాగార్జునసాగర్ డివిజన్ పరిధిలోని మూడు రేంజ్‌లు కంబాలపల్లి, దేవరకొండ, నాగార్జునసాగర్ రేంజ్‌లకు సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టడీస్ బెంగళూరు వారి ఆధ్వర్యంలో లా ఎన్‌ఫోర్‌మెంట్, వైల్డ్ లైఫ్ మానిటరింగ్ పైన ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ ట్రైనింగ్ లో సెంటర్ ఫర్ వైఫ్ స్టడీస్ లాయర్ తిరుపతి అమెండ్మెంట్ చట్టం 2023 ప్రకారం ఏ విధంగా వైల్డ్ లైఫ్ కేసులను ఛేదించాలి అని వివరించారు. 1972 వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ ఆక్ట్ చట్టంలో వచ్చిన మార్పులను ఈ 2023 చట్టం ప్రకారం ఏ విధంగా కేసులు బుక్ చేయాలని ఈ శిక్షణలో తెలియజేయడం జరిగింది. ఈ ట్రైనింగ్ లో సంగీత, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్, నాగార్జునసాగర్, దేవరకొండ, కంబాలపల్లి, నాగార్జునసాగర్ రేంజ్ అధికారులు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంప్ వాచర్లు పాల్గొన్నారు. సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టడీస్ నుండి అధికారులు తిరుపతి, బెంజమిన్, బాపురెడ్డి తదితరులు ఈ ట్రైనింగ్‌లో పాల్గొన్నారు.

# హాలియా మార్కెట్ యార్డ్ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

(మొదటిపేజీ తరువాయి)

సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలని చెప్పారు. వాతావరణం వర్షం వచ్చే అవకాశం ఉన్నందున సరైన తేమతో వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఎం. దుర్గారెడ్డి, ఎంపీడీవో సుజాత, తహసిల్దార్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 16న నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం ఆవిష్కరణ

(మొదటిపేజీ తరువాయి)

అక్షర సంపద అందుబాటులోకి వస్తుందని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య తెలిపారు. దాదాపు 435 పేజీలకు పైగా ఉన్న ఈ గ్రంథంలో నల్లగొండ జిల్లాకు సంబంధించిన దాదాపు పలు చారిత్రక, సాహిత్య, నైసర్గిక స్వరూపం, విద్య, కళా, సాహితీ, రాజకీయ, ఆధ్యాత్మిక రంగాలపై ప్రముఖులు రాసిన వివిధ వ్యాసాలున్నాయి. శాసనాల శాస్త్రిగా పేరొందిన బీ.ఎన్ శాస్త్రి రచించిన నల్లగొండ జిల్లా సర్వస్వం సమగ్ర రూపంలో తిరిగి తెలంగా ణా సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం వెలువడుతోంది.

# నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాలు బహుకరణ



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నూతనంగా నియామకమైన నలుగురు ఉపాధ్యాయులకు పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సర్వీస్ పుస్తకాలను మండల విద్యాధికారి పి.సత్యనారాయణ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఎల్.శ్రీనివాసరావు బహుకరించారు. ఈ సందర్భంగా పిఆర్టి యు మండల శాఖ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, ఎంఈఓ పి.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఉపాధ్యావృత్తిని చేపట్టిన నలుగురు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ వృత్తిలో ఆయా పాఠశాలలో విద్యార్థులకు మంచి గుణాత్మక విద్యను, మంచి క్రమ శిక్షణను నేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చు పేద పిల్లలకు మంచి నైపుణ్యాలను పెంపొందించాలన్నారు. ఈ సర్వీస్ పుస్తకాలను రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా శ్రీనివాస్ రెడ్డి బహూకరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మాతంగి సైదులు, మాజీ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర అసోసియే షన్ అధ్యక్షుడు మామిల్ల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమావత్ దీప్లా నాయక్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు చందమల్ల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు కీసర ప్రసాద్, మండల సీనియర్ నాయకులు మూలగుండ్ల వెంకటరెడ్డి, సోమారం హెచ్‌ఎం లక్ష్మయ్య, బాలు, రిటైర్డ్ టీచర్ వీరారెడ్డి, ఎంఆర్సి స్టాప్ ప్రతాప్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అండర్ 19 హ్యాండ్ బాల్ జాతీయ స్థాయికి ఎంపికైన

# సబితకు ఘనంగా సన్మానం

దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణంలోనీ స్థానిక గ్రంథాలయంలో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేరేడుగొమ్ము మండలంలో వున్నా మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థిని సబితా అండర్ 19 హ్యాండ్ బాల్ జాతీయ స్థాయిలో ఎంపికైనందున బిసి సంక్షేమ నాయకులు షాల్వతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్బంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజిక వెత్త డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడు మహిళలు కృషి పట్టుదలతో అన్ని రంగాలలో ముందు ఉండాలని సబితా అండర్ 19లో జాతీయ స్థాయిలో విజయం సాధించి పట్టణానికి దేశానికి తల్లితండ్రులకు గురువులకు సంఘా సమాజానికి సమాజాశ్రేయసుకు సహకరిగా వుంటూ జాతీయ అంతర్జాతీయ అవార్డు రివార్డులు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన మేధావి బడుగు బలహీన వర్గాల నాయకులు డాక్టర్. రాజారావు, చోల్లేటి భాస్కర్ చారి, రెడ్డి కోటేశ్వరరావు, లావుడి భాషా నాయక్,కొర్ర కిషన్ నాయక్, చెరిపల్లి జయలక్ష్మి, ప్రిన్సిపాల్ లాలు నాయక్, పిటి శ్రీనివాస్, కూరెళ్ల కృష్ణమ చారి,తూటపల్లి శ్రీను, టాప్పి సంఘం రాములు, రాసమల్ల నాగయ్య,కిషన్ లాల్, కుంభం బాలచందర్ గౌడ్, మేడార సంఘం వెంకటయ్య, గౌరోజు బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.



సూర్య


# ఆంజనేయ స్వామికి హారతి ఇస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో మంగళవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం పురోహితులు భార్గవాచార్యులు, అర్చకులు మురళి కృష్ణమాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగేశ్వరుడిని కొలిచి చరమూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. శ్రీ స్వామి వారి దివ్య విమాన గొపురమునకు బంగారు తాపడం నిమిత్తము హైదరాబాద్ వాస్తవ్యులు రాగాల శివశాంత్ కుమార్, రాగాల శ్రీనివాస్, రాగల ఫౌండేషన్ రాగల చారిటబుల్ ట్రస్ట్ ఆర్.కె.రాగల, ఐపిఎస్ రిటైర్డ్ డిజిపి వారి జ్ఞాపకార్ధం 5లక్షల రూ.ల చెక్కును ఈవో భాస్కర్ రావుకి అందజేయడమైనది.

# క్రిడల్లో గెలుపోటములు సహాజం

## క్రిడాకారిణీలు స్ఫూర్తిని ప్రదర్శించాలి

## క్రిడలను సందర్శించిన జోనల్ అధికారిణి వి. విద్యారాణి








డిండి, మేజర్‌న్యూస్ ; ప్రతి క్రిడలో గెలుపోటములనేవి సహాజ సిద్ధమైనవని అందులో పాల్గోనే క్రిడాకారిణీలు స్ఫూర్తిని, ప్రతిభను కనపర్చాలని డిండిలోని బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ జోజనల్ క్రిడలను సందర్శించిన జోనల్ అదికారిని వి.విద్యారాణి అన్నారు. ఆమే మంగళవారం గురుకుల పాఠశాలలో జర్గుతున్న క్రిడలను సందర్శించడానికి వచ్చారు. ఈ సందర్భంగా సంస్త ప్రిన్సిపాల్ వై.శీరీష సిబ్బంది విద్యార్ధినీలు ఘనమైన స్వాగతం పలికారు. అనంతరం ఆమే క్రిడా ప్రంగణాన్ని సందర్శించి క్రిడాకారులకు కరచాలనం చేస్తు పరిచయం చేసుకున్నారు. కిరడాకారులతో కొంత సమయం గడిపి వారిలో ఉత్సహాన్ని నింపారు. క్రిడా ప్రాంగణంలో ఎర్పాటు చేసిన పోటోగ్యాలరిని, సెల్పిపాయింట్ వద్ద వేస్టు మేటేరియల్‌తో తయారుచేసిన అందమైన మోడల్స్‌ను చూచి తయారుచేసిన విద్యార్ధులను అబినందించారు. రెండ రోజు క్రిడల్లో విజేతలు; క్యారమ్ అండర్- 14 విబాగంలో ప్రదమ విజేత ఇమాంమ్ పేట, ద్వితియ విజేత, కట్టంగూర్. అండర్ 12 లో జి.వి గూడెం, డిండి. అండర్ 19 లో డిండి, ఇమామ్‌పేట, అండర్ -14లో 100 పరుగుల పరుగులో వై.దిపిక జి.వి.గూడెం,మేఘన మటంపల్లి, చైస్ అండర్-14 జి.వి. గూడెం నకేరకల్లు, అండర్-17 లో ఇమిమ్‌పేట, మఠంపల్లి, అండర్-19 లో జి.వి.గూడెం, డిండి, షాట్‌పూట్‌అండర్-14 లో కట్టంగూర్, దివ్తియగా గితాంజలి డిండి వారు గెలుపోందారు.

# యరగండ్లపల్లి లక్ష్మీనరసింహ కాటన్ మిల్లువద్ద రైతుల ధర్నా

## రోడ్డు పై నిలిచిపోయిన వాహనాలు - పత్తి కొనాలని రైతుల డిమాండ్

## దళారుల పత్తి కొనుగోలు - పడికాపులు కాస్తున్న రైతులు





మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని యరగండ్లపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ అగ్రో కాటన్ మిల్లువద్ద కాటన్ యజమానులు పత్తి కొనడం లేదని రైతులు వాహనాలను రోడ్డుకు అడ్డంగా నిలిపివేసి భారీగా ధర్నా నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పడికాపులు కాస్తున్న రైతులకు మిల్లు యజమానులు పత్తిని కొనుగోలు చేయకపోవడంతో నిరాసే మిగులుతుందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కొంతమంది దళారుల కనుసన్నల్లో కొనుగోలు ప్రక్రియ నడుస్తుందని రైతులు ఆరోపించారు. రోజు 1300 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామన్న నిబంధనతో రైతులు తెచ్చిన పత్తికి మొండిచేయి చూపిస్తున్నారని వారు ఆరోపించారు. పెద్ద మొత్తంలో దళారుల పత్తి కొనుగోలు చేస్తూ రైతులను వారు పడిగాపులు కాపిస్తున్నట్లు వారు ఆగ్రహించారు. అనంతరం పోలీసులు అక్కడికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేశారు. అక్కడ ధర్నా చేస్తున్న రైతులు సీసీఐ అధికారులకు ఫోన్ చేయగా వారు పట్టించుకోలేదని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదే విషయమై కాటన్ మిల్లు యజమానులను రైతులు నిలదీయగా ప్రతిరోజు సీసీఐ అధికారులు 1000 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేయాలని చెబుతున్న తాము 1300 క్వింటాలు కొనుగోలు చేశామని మిల్లు యజమానులు చెప్పుకొస్తుండడం గమనార్హం. రైతుల పత్తిని ప్రతిరోజు 3000 క్వింటాలు కొనుగోలు చేయాలని రైతులు భారీగా నినాదాలు చేశారు. దళారులకు పెత్తందారులకు కాటన్ మిల్లు యజమానులు పెద్దపీట వేస్తున్నట్లు రైతులు ఆగ్రహించారు.

# ఆంజనేయస్వామి విగ్రహంకి ఇత్తడి కవచం బహుకరణ



నాగారం, మేజర్‌న్యూస్ : నాగారం మండలంలోని ఈటూరు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహంకి ఇత్తడి కవచం,శివాలయంలోని శివలింగానికి నాగ కవచం 50,000 రూపాయల విలువ చేసే వీటిని అంబటి వీరస్వామి రాజమ్మ దంపతులు కుటుంబ సమేతంగా వచ్చి అర్చకులకు మంగళవారం అందజేశారు. అనంతరం కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు కాశీ లక్ష్మణ శర్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కందిపూల కనువిందు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : పచ్చటి పైర్లకు, పసుపు అద్దినట్టుగా కందిపూల సోయగం చూపరులను కనువిందు చేస్తోంది. ఈ సారి కంది పంట సాగు బాగా పెరిగింది. కనుచూపు మేర ఆ పంటలే కనిపిస్తున్నాయి.ప్రస్తుతం పూత దశలో ఉన్న ఆ పంటకు పూసిన పసుపు పూలు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటున్నాయి. శాలిగౌరారం మండలం రామంజపురం గ్రామ శివారులో సాగు చేసిన కంది కంది పంట.

# అంకిత భావంతో మీ సేవలు పనిచేయాలి



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : జిల్లా స్థాయిలో మీసేవలు అంకిత భావంతో పని చేయాలని ఇడిఎం.గఫూర్ అహమ్మద్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేంశలో మాట్లాడుతూ మీసేవ నిర్వాహకులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలన్నారు. మీసేవలో కొత్త సర్వీస్‌లు వాటి ప్రాధాన్యత పై అపరెటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆపరేటర్లు పలు సూచనలు చేశారు. ప్రతి మీసేవ కేంద్రంలో ఆధార్ యుసియల్ ఏర్పాటు చేయాలని ఇయెస్‌డీ(మీసేవ)కి నివేదిక పంపనున్నమన్నారు. అలాగే సదరం అన్నిరకాల సేవలతో పాటు ధరణి, బ్యాంకింగ్, నాన్ అగ్రకల్టర్ వంటి సేవలను మీసేవలో చేర్చే అంశాన్ని ఉన్నతాధికారులకు పంపుతమన్నారు. ఈ కార్యక్రమంలో మీసేవ ఆపరేటర్లు శ్రీకాంత్, రాజు, వీరబాబు, ప్రవీణ్, గోనె సాగర్, నరేష్, కరుణాకర్ అంజయ్య, సురేష్, మధు, జగదీష్ అనిత, ఉమాదేవి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు డాక్టర్ల సూచనలు సలహాలు తప్పక పాటించాలి

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : గర్భిణీలు పుష్టికరమైన ఆహారం తీసుకొని డాక్టర్ల సూచనలు, సలహాలు తప్పక పాటించి ఆరోగ్యంగా ఉండాలని మండల వైద్యాధికారి వేంకటేష్ అన్నారు. శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 15వ వారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్బంగా డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ గర్భిణీలు నెల నెలా వైద్య పరీక్షలు చేయించుకొవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో పౌష్టికాహర దాతలు లయన్స్ క్లబ్ మెంబరు, పురోహితులు రామడుగు వెంకట్రామ శర్మ-హైమావతి దంపతులు పిహెచ్ ఎన్.రాములమ్మ, సూపర్ వైజర్లు దయామణి, మరియా, లయన్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, కోశాధికారి వడ్లకొండ బిక్షం, ప్రతినిధులు దునక వెంకన్న, దామెర్ల శ్రీనివాస్, నిమ్మల వీరస్వామి, గండూరి విజయ, హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు వివిధ గ్రామాల గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# ఏబీవీపీ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ధర్నా

## 7800 కోట్ల స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని కళాశాల విద్యార్థులతో భిక్షటన కార్యక్రమం

### ప్రభుత్వాలు మారుతున్నా విద్య వ్యవస్థ తీరు మారడం లేదు





దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణం స్థానిక బస్టాండు రహదారిపై నిరసన చేపడుతూ దేవరకొండ నగర కార్యదర్శి అంకురి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్మెంట్, స్కాలర్షిప్పులను విడుదల చేయాలని ఏబీవీపీ దేవరకొండ నగర కార్యదర్శి అంకూరి శ్రీకాంత్ తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం దేవరకొండ నగరంలోని పలు కళాశాల విద్యార్థులతో భారీ ఎత్తున బిక్షాటన కార్యక్రమం, బస్టాండ్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7,800 కోట్లకు ఏర్పడి పెండింగ్లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలు పట్ల నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకాలకు  తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి చేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్మెంట్ స్కాలర్షిప్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్మెంట్ వస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థుల ఒత్తిడికి గురి చేస్తున్న యజమాన్యాలపై ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఒకవైపు రియంబర్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడవలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మొర పెట్టుకుంటున్నారని, ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయని, మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుందన్నారు. ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికేట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయన్నారు. ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదని, విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదని ఉన్న విద్యాలయాలను విద్యా వ్యవస్థను పటిష్ట పర్చాల్సిన  ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుందే తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్లోనే అవగతం అవగతం అయిందన్నారు. సంవత్సరాల తరబడి అధికారులకు వినతిపత్రాలు ఇస్తున్న అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రియంబర్మెంట్ స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని జ్ఞప్తికి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఈ ప్రభుత్వానికి హెచ్చరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యలమల గోపీచంద్ నగర సంయుక్త కార్యదర్శి మెడవోని సంతోష్, వి. కావ్య, అంజలి, నగర గర్ల్సఇన్చార్జి  అంకిత, శివాని, ధనలక్ష్మి, మల్లిక, కీర్తన నాగిళ్ల ప్రవీణ్, భరత్, భాను, ప్రవీణ్, ప్రేమ్, విక్రమ్, కన్నా,ఎస్.కె ఉమర్ ఫారుక్, ఎస్ కే ఆసిఫ్, ఎండి అష్రఫ్, రవి, హనుమంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ కోటాచలం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, ప్రసూతి గదిని,ఫార్మసీ ని, పరిశీలించి చూశారు.అనంతరం ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో మాట్లాడారు.ఆరోగ్య సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని,ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు తగిన పరీక్షలను నిర్వహించి సంబంధిత మందులను అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర ఆశ్రిత రెడ్డి, సిహెచ్ఓ చరన్ నాయక్, హెచ్ ఎస్ చిన్ని, హెచ్ ఎన్ తారమ్మ,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ సమగ్ర కుల గణన సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల సర్వే తీరును దేవరకొండ శాసన సభ్యులు బాలునాయక్ సూచనల మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలో పరిశీలించడం జరిగింది. మండల ప్రజలందరూ అధికారులకు సహకరించాలని వారు కోరారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

## డిఆర్‌డిఓ డిఆర్డిఏ, ఆర్డీవో



నూతనకల్, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం కొనుగోలును వేగవంతం చేయడంతో పాటు ట్యాబ్ ఎంట్రీని వెంటనే చేయాలని డిఆర్‌డిఓ డిఆర్‌డి ఏ అప్పారావు, ఆర్డీవో వేణుమాధవరావులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి చూశారు. అనంతరం మాట్లాడుతూ ఆరబెట్టిన తేమ  శాతం కలిగిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి ట్యాబ్ ఎంట్రీ చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సెర్ఫ్, ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా పశువుల కొట్టం, పౌల్ట్రీ షెడ్, తదితర కార్యక్రమాలకు కోఆర్డినేషన్ తో లబ్ధిదారులను గుర్తించాలని పిడికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ఎఫ్ఐ, ఎంపీ ఓ ఏపీఎం ఏపీవో ఈసీ సిసి టిఏలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలి జిల్లా కలెక్టర్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. రైతులు పండించిన మొత్తం ధాన్యా న్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలని, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. వారి వెంట తహశీల్దార్ దయానందం, ఏపీఎం కొమ్ము రాంబాబు, సీసీ యాదగిరి, ఐకేపీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ సంస్థాగత కమిటీలను పూర్తి చేయాలి

## రమణగోని శంకర్

చండూర్, మేజర్‌న్యూస్ : స్థానిక బిజెపి కార్యాలయంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ అధ్యక్షతన జరిగిన సంస్థాగత ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు, చండూరు పట్టణ బిజెపి సంస్థాగత ఎన్నికల ఇంచార్జ్ రమణగోని శంకర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు 15వరకు పూర్తి చేసి 15, 16, 17 తేదీలలో అన్ని  బూత్ కమిటీలను  పూర్తి చేయాలని సూచించారు. అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలను పూర్తి చేసిన సందర్భంగా మున్సిపల్ అధ్యక్షున్ని, వంద సభ్యత్వాలు చేసిన నాయ కులను అభినందించారు. క్రియాశీల సభ్యత్వాలు తీసుకుని పటిష్టమైన బూత్ కమిటీలు, పట్టణ కమిటీలను నిర్మాణం చేసుకుని రానున్న మున్సి పల్ ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, సభ్యత్వ ప్రముఖ్ భూతరాజు శ్రీహరి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసోజు బిక్షమాచారి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు సామ వెంకట్ రెడ్డి, పార్టీ నాయకులు చెనగాని శేఖర్, కటకం నరేష్, కారింగు విజయ్, చిట్టిప్రోలు వెంకటేశం, మంచుకొండ సాగర్, మోర్చా అధ్యక్షులు గండు శ్రీకాంత్, ఇరిగి కుమార్, రామిశెట్టి, కిరణ్,  నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే



దామరచర్ల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని ఇర్కిగూడెం పంచాయితీ కార్యదర్శి యూసుప్ తెలియజేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలకు లబ్ది చేకూరాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిందని, అందులో భాగంగా ప్రతి అంశాన్ని క్షుణంగా రికార్డులో నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు.



***గుర్రంపోడు :*** చామలేడు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గ్రామ ఎంపీపీఎస్ ఉపాధ్యాయురాలు, లక్ష్మీ కుటుంబంలో ఉన్న అందరి పేర్లు, ఆధార్ కార్డుల నెంబర్లు వ్యవసాయ భూమి ఉంటే పట్టా పాస్‌బుక్ నెంబరు, చదువు ఆదాయం, కుల వివరాలని నమోదు చేశారు.

***హుజుర్‌నగర్ రూరల్ :*** మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో చేపట్టిన సమగ్ర



కుటుంబ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆర్డీవో శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే అధికారులకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, అధికారిని అన్నపూర్ణ, కాంగ్రెస్ నాయకులు రజాక్ బాబా పాల్గొన్నారు.

***హుజుర్‌నగర్ రూరల్ :*** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర



కుటుంబ ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలని 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ చంద్రశేఖర్ కోరారు. టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంనగర్ లో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏఐసిసి అగ్రి నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికి రోల్ మోడల్ గా నిలవనున్నదని తెలిపారు.ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడిన కులాల అభివృద్ధి కోసమే రాష్ట్ర ప్రభుత్వం కులగనన సర్వే ను చేపట్టిందన్నారు. ఎటువంటి అపోహలకు లోనుకాకుండా ప్రజలందరూ సర్వేకు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కులగణన సర్వే అధికారులు బండ్ల అన్నపూర్ణ,మేరి లక్ష్మయ్య, రాయిరాల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట ఉపేందర్, దగ్గుబాటి రమేష్,జక్కుల వెంకట్రావు, కటారి వెంకన్న, పండగ బాలకృష్ణ చక్రాల బోస్, కటారి నాగరాజు, శంభులింగం పాల్గొన్నారు.

***శాలిగౌరారం :*** మండలంలో జరుగుతున్న కుల గణన సర్వేను ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి మంగళవారం పరిశీలించారు. మండలంలోని NG కొత్తపల్లి,



రామంజపురం, ఉప్పలంచ గ్రామాలలో జరుగుతున్న సర్వేలో ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. ప్రజలు తమ ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు కుటుంబ సభ్యుల ఆధారు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకొని అడిగిన సమాచారానికి సమాధానం ఇవ్వాలన్నారు. ఉప్పలవంచ అంగన్వాడీ కేంద్రంన్ని పరిశీలించి పిల్లలతో ముచ్చటించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.

# కరెంటు తీగలు తగిలి వ్యక్తి మృతి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : కరెంటు తీగలు తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. శాలిగౌరారం ఎస్సై సైదులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని భైరవునిబండ గ్రామానికి చెందిన మణికొండ యాదయ్య (58) అనే కరెంటు తీగలు తగిలి మృతి చెందాడని తెలిపారు. భైరవుని బండ గ్రామస్థుడైన పులిగిల్ల గంగయ్య అను రైతు తన వ్యక్తి గత పనులమీద సోమవారం వేరే ఊరు వెళుతు తన గేదెలను మేపుటకు అదే గ్రామస్థుడైన మణికొండ యాదయ్యను కూలికి పెట్టి అతను ఊరికి వెళ్ళినాడు, అయితే ఇట్టి యాదయ్య, గంగయ్య గేదెలను గంగయ్య పొలంలో మేపుతుండగా ప్రమాదావశత్తు అక్కడే పొలంలో కరెంట్ తీగలు తగిలి మణికొండ యాదయ్య మరణించడని Si తెలిపారు. యాదయ్య కుమారుడైన రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది తెలిపారు.

# అనాలోచిత నిర్ణయాలతో వ్యవసాయరంగం సంక్షోభం



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టి వేయబడిందని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. మంగళవారం మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రైతులను నిండా ముంచిందని, పంట చేతికొచ్చిన ధాన్యాన్ని అమ్ముకుందామంటే గిట్టుబాటు ధర రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వానకాలం సీజన్ ప్రారంభమై 15 రోజులు కావస్తున్నా ప్రభుత్వం ఇప్పటివరకు గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించ లేదన్నారు. ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకు వచ్చిన ధాన్యాన్ని అధిక తేమ పేరుతో కొర్రీలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం కరోనా కష్ట సమయంలో రైతులు పండించిన ప్రతి గింజను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసిందన్నారు. రైతులకు పెట్టుబడి సహాయం అందించి రైతులను అన్ని విధాల ఆదుకుందన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు సారెడ్డి భాస్కర్ రెడ్డి,కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, సాముల బ్రహ్మారెడ్డి, చడపంగు వెంకటేశ్వర్లు,సాముల హరిలీల పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

## గురుస్వామి పోలగోని లక్ష్మీకాంత్

మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని గురుస్వామి పోలగోని లక్ష్మీకాంత్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో గురుస్వామి బొడ్డు నాగరాజు గౌడ్ సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు జీడిమెట్ల సునీల్ సులేమాన్, గొంగిడి నిశాంతిలు అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ఈ బిక్ష కార్యక్రమంలో గురుస్వాములు పోలే వెంకటేశ్వర్లు,మాధగోని నరేందర్ గౌడ్, స్వాములు బొడ్డు మనీ దీప్, ఏర్పుల నాగేష్,నీరుడు రవివర్మ,మేడి అశోక్, మేకల మహేష్, శివ స్వామి ,మునుగోటి శివ పలువురు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో రైతు మృతి

## ధాన్యాన్ని ట్రాక్టర్‌తో అన్లోడ్ చేస్తుండగా ప్రమాదం







మునగాల, మేజర్‌న్యూస్ : భూమిలో సిరులు పండించి నలుగురికి అన్నం పెట్టే ఓ రైతు తాను ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు వెళ్లి విద్యుదాఘాతంతో మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన చిర్ర సైదులు (54) తాను పండించిన పంటను తాడువాయి సొసైటీ ఆధ్వర్యంలో కలకోవ స్టేజి సమీపాన శివ సాయి మిల్లు ఆవరణలో దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో తన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు వెళ్లి ట్రాక్టర్‌తో ధాన్యాన్ని అన్లోడ్ చేసేందుకు హైడ్రాలిక్‌తో ట్రక్కును పైకి లేపడంతో ప్రమాదవశాత్తు పైన ఉన్న 11 కెవి విద్యుత్ తీగలు ట్రక్కుకు తగిలి ఒక్కసారిగా విద్యుత్ ప్రసారం కావడంతో ట్రాక్టర్ పై ఉన్న సైదులు విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుప త్రికి తరలించారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా మల్లయ్య




శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : సిపిఎం శాలిగౌరరం మండల కేంద్రంలో సోమవారం జరిగిన పార్టీ 8వ మండల మహాసభలో మండల కార్యదర్శిగా రెండవ సారి అంబారిపేట గ్రామానికి చెందిన చలకాని మల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన మండల కమిటీ సమావేశం లో మాట్లాడు తూ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వల ప్రజా వ్యతిరేక విధానాల పై ఎప్పటికప్పుడు ప్రజలను ఉద్యమాల వైపు మళ్లీస్తూ ధరణి సమస్యల పై, ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం రేషన్ కార్డుల కోసం పోరాటలు చేస్తూ ప్రజలను ప్రజా ఉద్యమాల వైపు మళ్లీస్తూ మండలంలో పార్టీనీ బలోపేతం చేస్తామని సమావేశం తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో మక్కా బుచ్చి రాములు,ఎర్ర రమేష్, కారింగుల వెంకన్న, సైదుల శ్రీను, గుండాల సత్యనారాయణ, తేలు కుంట్ల జగన్, దాసరి దేవచిత్తం, బట్ట రామచంద్రు, సిరిపంగి అంజి, దండ సోమిరెడ్డి, షేక్ ఇస్మాయిల్, బట్ట అవనిజ, మారోజు సోమలక్ష్మి, కల్లూరి లింగయ్య, డెంకాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడికి నిరసన



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : వికారాబాద్ కలెక్టర్ పై జరిగిన దాడికి నిరసనగా యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ కార్యాలయ అధికారు లు సిబ్బంది నల్లా బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది మాట్లాడుతూ వికారాబాద్ కలెక్టర్ పై జరిగిన దాడిని ఖండిస్తు న్నామన్నారు. ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి ఘటనలు ముమ్ముందు చోటు చేసుకోకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి దాడులు మంచిది కాదని ప్రజలు ప్రతి ఒక్కరు సంయమనం పాటించాలని అన్నారు. ఇలాంటి దాడులు ముమ్ముందు జరగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అధికారులు సిబ్బంది ప్రజల కోసమే పనిచేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా దానికి నిరసనగా నినాదాలు చేస్తూ తాసిల్దార్ కార్యాల యం ముందు అధికారులు సిబ్బంది నినాదాలు చేశారు. దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఆర్ఐ, డిప్యూటీ తాసిల్దార్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

***తుర్కపల్లి :*** వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం




తుర్కపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఉద్యోగస్తులందరూ కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ గుగులోతు దేశ్య నాయక్ దర్శన మాట్లాడుతూ ఉద్యోగులపై చేయి చేసుకోవడం చాలా బాధాకరమని, ఆయన మండిపడ్డారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న ఉద్యోగస్తులపై దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన విరుచుకుపడ్డారు. ఇలాంటి సంఘ టనలు పునరావృతం అయితే ప్రభుత్వపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కల్పన, ఆర్ఐలు మహమ్మద్ జహంగీర్, రఘు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

***రాజపేట :*** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్య నాయక్




పై లగ్గచర్ల గ్రామస్తుల దాడి చేయడానికి ఖండిస్తూ రాజాపేట తహసిల్దార్ కార్యాల యంలో రెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ దామోదర్, నయాబ్ తహసిల్దార్ వెంకటేశ్వర రెడ్డి రెవిన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

***డిండి :*** వికారబాద్ జిల్లా లగచర్లలో జిల్లా కలేక్టర్, రెవిన్యూ అదికారులపై జర్గిన



దాడిని కండిస్తు మంగళవారం డిండి తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, తహసీల్దార్ నల్ల బాడ్జీలు ధరించి నిరసణ తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అంబటి అంజనేయులు మాట్లాడుతు, అదికారులపై దాడులు చేసిన వారు ఎవరైన కఠిన చర్యలు తీసుకొవాలని, ఇక ముందు ఎవరు ఈ లాంటి చర్యలకు పాలుపడకుండా తగిన విదంగా శిక్షలు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ రాగ్యానాయక్, సీనియర్ అస్టెంట్ ముస్తాపా, ఆర్ఐ. నర్సింహ్మ, ఇతర సిబ్బంది తదితరులు పాల్గోన్నారు. మాకు న్యాయం కావాలంటు నినాదాలు చేశారు.

# రామన్నపేట సిపిఎం మండల కార్యదర్శిగా బొడ్డుపల్లి వెంకటేశం ఎన్నిక




రామన్నపేట, మేజర్‌న్యూస్ : సిపిఎం రామన్నపేట మండల కార్యదర్శిగా రెండవ సారి బొడ్డుపల్లి వెంక టేశం ఎన్నికైయారు. మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన వెంకటేశం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడిగా, మండల కార్యదర్శిగా, నకిరేకల్ డివి జన్ కార్యదర్శిగా, యాదాద్రి భువనగిరి ప్రథమ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా విద్యార్థి ఉద్యమంలో పనిచేసి గత మహాసభలో సిపిఎం మండల కార్యదర్శిగా, వేంకటేశం ఎన్నికైయారు.

***సీపీఎం నూతన మండల కమిటీ..***

21 మందితో మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా బొడ్డుపల్లి వేంకటేశం,మండల కార్యదర్శి వర్గ సభ్యులుగా జలల పెంటయ్య, కూరె ళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, కల్లూరి నాగేష్, కందుల హనుమంతు, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులుగా మీర్ ఖాజా అలీ, గాదె నరేందర్, గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేం దర్, ఎండి రషీద్, వేముల సైదులు, మేడి గణేష్, గొరిగే సోములు, తొలుపునూరి శ్రీనివాస్, ఆవనగంటి నగేష్, బొడిగె రజిత, ఎర్రోళ్ల లక్ష్మమ్మను మండల కమిటి సభ్యులుగా ఎన్నికయ్యారు.

# లైసెన్స్ ఉన్న షాపులలోనే విత్తనాలు కొనాలి

## వ్యవసాయ అధికారి జావేద్



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : సీడ్ లైసెన్స్‌లు ఉన్న షాపులలోనే రైతులు విత్తనాలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జావేద్ కోరారు. రైతులు తీసుకునే బిల్లులో ఆ విత్తన కంపెనీ ప్యాకెట్‌కు సంబంధించిన లాట్ నెంబర్‌తో పాటు ఇతర వివరాలు సరి చూసుకోవా లన్నారు. బిల్లు లేకుండా రైతులు విత్తనాలను కొనవద్దని తెలిపారు. ఎవరైనా అలా అమ్మినట్లు మీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే మండల వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వాలన్నారు. లూజు సీడ్స్‌ను రైతులు కొనవద్దని, బిల్లు లేకుండా కొనుక్కున్నట్లయితే భవిష్యత్తులో విత్తనం సమస్య వచ్చినట్ల యితే ఫిర్యాదు చేసే అవకాశం ఉండదన్నారు. లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మే వ్యాపారులపై చట్ట పరమైన చర్యలు తీసుకుం టామన్నారు. సీడ్ లైసెన్స్ ఉన్న షాపులో విత్తనాలు తీసుకున్న తర్వాత ఆ విత్తనానికి సంబంధించి ఏమైనా సమస్య ఉన్నట్లయితే మండల వ్యవసాయ అధికారికి తెలియపరచాలన్నారు. పంట అమ్మే వరకు బిల్లును ఉంచుకోవాలన్నారు. నకిలీ విత్తనాలను కొని మోసపోవద్దని తెలి పారు. నకిలీ విత్తనాలను అమ్ముతున్నట్లు సమాచారము ఉంటే వ్యవసాయ అధికారికి తెలుపాలని కోరారు. విత్తనాలను మొక్క కట్టి మొలక శాతం చూసుకున్న తర్వాత నారు పోసుకోవాలన్నారు.

# యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను సన్మానించిన తంగళ్ళపల్లి రవికుమార్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నియమించబడిన ప్రొఫెసర్ మొలుగురం కుమార్ సార్‌ని, పెద్దలు పీసీసీ డెలిగేట్ మాజీ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రణాళిక బోర్డు సభ్యులు తంగళ్ళపల్లి రవి కుమార్ ప్రత్యేకంగా కలిసి వైస్ ఛాన్సలర్‌ని ఘనంగా సన్మా నించి నారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ ఉస్మా నియా యూనివర్సిటీ చరిత్రలో ఒక దళిత జాతి మాదిగ బిడ్డను వైస్ ఛాన్సలర్ ఎన్నుకోవడం, చాలా శుభ పరిణా మమని, ఆయన ఉద్యోగ ధర్మంలో ఎన్ని కఠిన పరీక్షలు ఎదుర్కొని కూడా చదువు కున్న పేద ప్రజలకు ఎంతో సాయం చేసినారని వారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రాహుల్ గాంధీ సూచనలతో బడుగు బలహీన వర్గాలకు ఇలాంటి అవకాశాలు దొరకడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాజయ్య, జగన్ భువనగిరి మండల ఆదర్శ రైతుల అధ్యక్షులు మొలుగు లక్ష్మయ్య, అల్లూరి రవీంద్ర చారి, శేఖర్, మహమ్మద్ తయార్ వెంకటేష్, నరేష్, స్వామి మల్లేష్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహశీల్దార్ కమల్



పాలకవీడు మండల కేంద్రంలోని పాడి ప్రొక్యూర్మెంట్ సెంటర్‌ను తహశీల్దార్ కమల్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో సన్నాలు మద్దతు ధర 2300, 500 బోనస్ ఇవ్వబడును. రైతులు మిల్లుకు నేరుగా వడ్లు వేయటం వల్ల సంబంధిత మిల్లువారు 2000 నుంచి 2100 క్వింటాలకు ఇస్తున్నారని తెలిసింది దీనివల్ల రైతు ఎంతో నష్టపోతున్నారు ఉదాహరణకు ఒక రైతు మిల్లుకు నేరుగా ఒక క్వింటా వరి ధాన్యమును 2100 కు వేస్తే అదే మన సెంటర్లో అదే ధాన్యమునకు 2300 ప్లస్ 500 రూపాయలు బోనస్ 2800 ఇవ్వడం జరుగుతుంది అంటే కింటాకు 700 రూపాయలు నష్టంతో పాటుగా ట్రాన్స్పోర్ట్ ఛార్జి మరియు ఇతర ఖర్చులు అదనంగా రైతు భరించవలసి వస్తుందని రైతులకు తెలియజేయడమైనది. కావున పాలకీడు మండలం రైతు సోదరులందరూ కూడా పాలకీడు మండల కేం ద్రం నందు, జానపాడు నందు పాడి ప్రొక్యూర్మెంట్ కేంద్రం వినియోగిం చుకోగలరు. ఇట్టి కార్యక్రమంలో గిర్దవర్ సిఈఓపిఏసి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన

మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వైఆర్జి కేర్ ఆధ్వర్యంలో మంగళవారం మునుగోడు గ్రామ పంచాయితీ ఆవరణలో ప్రజలకు ఎయిడ్స్ అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొంత మంది రోగులకు రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలందరు మంచి ఆరోగ్యంతో ఉండి ఎలాంటి అంటు వ్యాదులు లేకుండా జీవించాలని వై.ఆర్.జి కేర్ లింక్ వర్కర్ ఎస్ వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ కౌన్సిలర్ హరికృష్ణ, డిఎస్ఆర్సి లింగస్వామి, సిఎస్సి వర్కర్ ధనుంజయ ఆరోగ్య సిబ్బంది పాల్గోన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం బ్రహ్మోత్సవాలలో భాగంగా ద్వారతోరణ ధ్వజ కుంభ ఆరాధన, మూర్తి కుంబారాధన, చతుస్థానార్చన, నిత్యాహోమాలు, పూర్ణాహతి శ్రీ స్వామి వారికి నవకలశ స్నపనం, బలిహరణం, నివేదన, తీర్థప్రసాద గోష్ఠి, కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ధర్మకర్తలు, అర్చకులు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## రైతులకు 48 గంటల్లో వారి ఖాతాలో జమ

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ : ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. సూర్యాపేట మండలంలోని పిల్లలమర్రి, బాలెంలా, రామన్నగూడెం, పిఎసిఎస్, ఐకెపి నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు, రైతులు తరలించిన ధాన్యం నిల్వలను, వాటి నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. మాశ్చరైజ్ మీటర్ ద్వారా ధాన్యం తేమశాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా రైతులు ధాన్యం తీసుకువచ్చేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ధాన్యం కోనుగోలు అనంతరం మిల్లులకు రవాణా దిగుమతి వేగంగా జరగాలని టాబ్ ఎంట్రీలు త్వరగా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతులకు 48 గంటల్లో డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, పిఎసిఎస్ సీఈవో శ్యాంసుందర్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయంలో లక్ష పుష్పార్చన పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మ వారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. సుమారు గంట పాటు, ప్రధాన ఆలయంలోని ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు. ఆలయ అర్చకులు వేదపండితుల, వేద మంత్రోచ్చారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది.లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలసి భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

# రైతులకు సరిపడా గన్ని బ్యాగులు అందేలా చూడాలి

- రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
- పగడ్బందీగా సమగ్ర సర్వేను నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్







నూతనకల్, మేజర్‌న్యూస్ : రైతులకు సరిపడా గన్ని బ్యాగులు అందేలా చూడాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మండల అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏఎంసి గోదామును పరిశీలించారు.మండలంలోని ధాన్యపు కొనుగోలు కేంద్రాలకు సరిపడా గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయా లేవా అనే విషయాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గన్ని బ్యాగుల కొడతా లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతుల వద్ద నుండి ధాన్యమును కొనుగోలు చేసే క్రమంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. మండలంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవరావు,తహ సిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత,ఏపిఎం రమణాకర్, సీసీ ముత్తయ్య, గోదాం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యా సాధనకై పోరాడుదాం

## ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : శాస్త్రీయ విద్య సమ సమాజ స్థాపనకై, ఆధిపత్య, అనువాద, విద్యా కాషాయకరణను వ్యతిరేఖంగా పోరాడాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. మంగళవారం యాదగిరిపల్లి ఏఐఎఫ్ డిఎస్ కార్యాలయంలో ఏఐఎఫ్‌డిఎస్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులుపోతుగంటి కాశి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున హాజరై మాట్లాడుతూ విద్యాలయాల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించుటకై, సమాజంలో ఉన్న అసమానతలు తొలగిపోవాలని, సమ సమాజ స్థాపనకై, ప్రైవేటు, కార్పొరేట్ విద్యా వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దోపిడి, పీడన లేని సమాజానికై, కుల, మత, లింగ భేదాలు లేని సమాజానికై ఉద్యమించాలన్నారు. విద్య, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీలో, వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటమే మార్గమన్నారు. స్కాలర్ షిప్స్ రియంబర్స్ మెంట్, ఫెలోషిప్స్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలంటే విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలని వారు అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ హాస్టల్స్‌కి సొంత భవనాలు నిర్మించి, పెంచిన కాస్మోటిక్ మెస్ చార్జీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ హాస్టల్స్‌లో సందర్శనలు చేయాలనీ, ఏఐఎఫ్‌డిఎస్ సభ్యత్వం పూర్తి చేయాలనీ నిర్ణయం చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కార్యదర్శి వస్కుల భరత్, జిల్లా కమిటీ సభ్యులు ఇమనియల్, సందీప్, వెంకటేష్, చరణ్ పాల్గొన్నారు.

## బస్సులను అద్దెకు ఇస్తున్న

# స్కూల్ యజమానులపై చర్యలు తీసుకోవాలి

## ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల వెంకట్ జంగా రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః పెళ్లిళ్లకు,ఇతర శుభకార్యాలకు బస్సులను అద్దెకు ఇస్తున్న స్కూల్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల వెంకట్ జంగా రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా రవాణా శాఖ అధికారికి ట్రావెల్స్ బస్సు యజమానులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ ట్రావెల్స్ యజమానులు బస్సులను అద్దెకు నడుపుతూ జీవనోపాధి పొందుతూ పది మందికి ఉపాధి కల్పిస్తూ జీవనం కొనసాగిస్తున్నామని,ప్రభుత్వానికి సంవత్సరానికి దాదాపు బస్సుకు 50వేల రూపాయల వరకు టాక్సీలు,ఇన్సురెన్స్ రూపంలో కడుతున్నామని తెలిపారు.ఇప్పుడు జిల్లాలో ఉన్నటువంటి పలు స్కూల్ యాజమానులు స్కూల్ బస్సులను అద్దెకు పంపకూడదని తెలిసిన కొన్ని స్కూల్ యజమానులు అవి ఏవి లెక్క చేయకుండా పెళ్లిళ్లకు,ఇతర శుభకార్యాలకు బస్సులను అద్దెకు పంపుతున్నారు.ట్రావెల్స్ యాజమానులు భూములు అమ్ముకొని,బంగారు తాకట్టుపెట్టి వేలల్లో టాక్సీలు కడుతుంటే వారు స్కూల్‌ల పేర్ల మీద వెయ్యి,రెండు వేల రూపాయల టాక్సీలు కట్టి బస్సులను నడుపుతూ మా జీవనోపాధి దెబ్బతినే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అట్టి స్కూల్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రావెల్స్ యజమానులు మాదగారి నర్సింహ, కూనోజు నర్సింహచారి, పన్నాల మల్లారెడ్డి, సుడుగు హేమంత్ రెడ్డి, సురకంటి కరుణాకర్ రెడ్డి, బొల్లెపల్లి సతీష్ రెడ్డి, బోగ శేఖర్, భువనగిరి ట్రావెల్స్ అసోషియేషన్ అధ్యక్షులు అంబటి సుధాకర్, నమిలె గణేష్, పద్మ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం, పల్లె దావకాన

# డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ



చింతపల్లి, మేజర్న్యూస్ : మంగళవారం జిల్లా వైద్యాధికారి డా.పుట్ల .శ్రీనివాస్ పోలేపల్లి రాంనగర్ పల్లె దవాఖాన,అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. పల్లె దవాఖానలో రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకు సేవలందించాలని,విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు,పిల్లలకు అందుతున్న సేవల గురించి వాకబు చేశారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని,క్రమం తప్పకుండా పిల్లల ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి అని సూచించారు. బాలమృతం పిల్లలకు ,గర్భిణీ స్త్రీలకు అమృతం లాంటిదని ఆయన అన్నారు..వెంట డిప్యూటీ డీఎంహెచ్వో . కేస. రవి,వైద్యాధికారి వంశీ కృష్ణ,సూపర్వైజర్ లు పాల్గొన్నారు.

# కుటుంబ సమగ్ర సర్వేకు సహకరించాలి



దామరచర్ల, మేజర్న్యూస్ : దామరచర్ల మండలంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుటుంబ సమగ్ర సామాజిక కుల గణన సర్వేకు ధర్మసమాజ్ పార్టీ స్వాగతిస్తుందని ప్రజలందరూ సహకరించాలని గద్దల సైదులు తెలిపారు. అలాగే సామాజిక ఆర్థిక కుల గణన పూర్తి చేసి అన్ని కులాల జనాభా లెక్కల ఆధారంగా అన్ని రంగాలలో ఎవరి వాటా వారికి దక్కేటట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్వసంత్రం వచ్చి 74 సంవత్సరాలు గడిచిన ప్రభుత్వాలు కులాల ఆధారంగా జనాభా లెక్కలు తీయకపోవడం బాధాకరం అన్నారు కుల గణన జరి గితే రాజ్యాధికారంలో సంపదలో వారి వారి కులాల ఆధారంగా కులాల జనాభా ఆధారంగా వారందరికీ రాజకీయ అవకాశాలు సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

మునగాల, మేజర్న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బరాకత్గూడెం గ్రామంలో మునగాల సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు దారులు రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ ఏ క్యూ నిబంధనల ప్రకారం రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులు దళారుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతోపాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఇస్తున్న 500 రూపాయల బోనస్ ను పొందాలన్నారు. అనంతరం ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఎటువంటి తప్పులు దొరలకుండా ఎన్యూమరేటర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పూర్తి అయిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలన్నారు. ఆయన వెంట ఆర్డిఓ సూర్యనారాయణ, తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్, ఏవో రాజు, ఆర్ ఐ రామారావు, సీఈఓ బసవయ్య, తదితరులు ఉన్నారు.



# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి









చింతపల్లి, మేజర్న్యూస్ : చింతపల్లి సాయి సన్నిధి దినదిన అభివృద్ధి చెందుతుం దని చింతపల్లి సాయి సన్నిధి ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి. ధనంజయ గుప్తా అన్నారు. చింతపల్లి సాయి సన్నిధి నాగార్జునసాగర్ హైవేపై ఉండడంతో అదే విధంగా ఆ బస్సు సౌకర్యం వాహన సౌకర్యాలు ఉండడంతో వివిధ రాష్ట్రాలు, వివిధ జిల్లాలనుంచి ప్రతిరోజు వందలాది మంది దర్శించుకుంటారని ఆయన అన్నారు. ప్రతి రోజు ఉదయం బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, మధ్యాహ్నం, సాయంత్రం పూజలు ఉంటాయని దీన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.. అదేవిధంగా సుమారు 5 కోట్ల రూపాయలతో అన్నదాన సత్రం ఏర్పాటు చేశామని, దేవాలయం పక్కన 8 ఎకరాల ప్రాంగణంలో గోశాల ఏర్పాటు చేశామని దీనికి భక్తులు విరాలి విరాళాలు ఇచ్చి సహకరించాలని ఆయన అన్నారు. అదేవిధంగా ట్రస్ట్ సభ్యులు కోమటిశెట్టి వెంకటయ్య, ఊరే కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి ,తడకమల. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ప్రతి సంవత్సరం సాయిబాబా దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఆయన అన్నారు. దేవాలయంలో గణపతి, శ్రీకృష్ణుడు, సరస్వతి దేవి ,దత్తాత్రేయ ,శివలింగము, బాబాను వివిధ రకాలలో సన్నిధానంలో ఏర్పాటు చేశామని వారు అన్నారు. బాబా గుడిలో ఏర్పాటుచేసిన బాబాను చూసి నిజంగా బాబాను కలిసినట్లు భక్తులు తన్మయత్వం చెందుతున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ విధంగా గుడి అభివృద్ధి చెందడానికి గ్రామ పెద్దలు ,వివిధ పార్టీల నాయకులు, భక్తులు, దాతలు ఎంతోమంది సహకరించారన్నారు. గుడి ప్రాంగ ణంలో, ముందు భాగంలో వచ్చిన భక్తులకు కుర్చీలు, షెడ్డులు ఏర్పాటు చేశామని వారు అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులు గోమాతలకు పూజలు చేసి గుడి ముందల గ్రాసం పెట్టి వచ్చిన భక్తులు ఆవులకు తినిపించే విధంగా ఏర్పాటు చేశామని వారు అన్నారు. ప్రతి సంవత్సరము వార్షికోత్సవంతో పాటు నూతన సంవత్సరం వేడుకలు ఉగాది సంవత్సర సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని వారు తెలిపారు. అదేవిధంగా స్వామీజీలు ,సినిమా యాక్టర్లు, మంత్రులు, కలెక్టర్లు ,అధికారులు, బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారని వారు తెలిపారు.

***తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు రాక***

తెలంగాణ రాష్ట్రంలోనే రెండో షిరిడిగా రూపుదిద్దుకుంటున్న నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం. ఈ దేవాలయానికి నల్లగొండ ఖమ్మం వరంగల్ యాదాద్రి సూర్యాపేట హైదరాబాద్ నిజాంబాద్ కరీంనగర్ నాగార్జునసాగర్ మాచర్ల పిడుగురాళ్ల, దాచేపల్లి వికారాబాద్ చేవెళ్ల పరిగి తదితర జిల్లాల నుంచి భక్తులు నిత్యం బాబాను దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. దేవాలయంలో భక్తుల కోసం మధ్యాహ్నం ఒకటి నుంచి మూడు వరకు నిత్య అన్నదానము ఏర్పాటు చేయడం జరిగింది.

***ఐఎస్ఓ అవార్డు అందుకున్న చైర్మన్***

చింతపల్లి సాయిబాబా దేవాలయ ట్రస్ట్ చైర్మన్ మంచికంటి.ధనంజయ దేవాలయాన్ని ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారు. నిర్వాణ విషయంలో పరిశుభ్రత పాటించి భక్తులకు భక్తి భావాన్ని నింపుతున్నారు. ఇటీవల ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్, ఐఎస్ఓ అవార్డును చైర్మన్కు అందజేసి సత్కరించారు.

# దొడ్డి కొమరయ్య ఆశయాలను సాదిద్దాం

## బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు ఇంచార్జీ క్యామ మల్లేష్ కురుమ

మునుగోడు, మేజర్న్యూస్ : దొడ్డి కొమరయ్య కురుమ ఆశయాలను సాధించడానికి కురుమలు అంతా కలిసి ఐక్యంగా పోరాటం చేయాలని బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి క్యామ మల్లేష్ కురుమ అన్నారు. మంగళవారం కురుమ యువ చైతన్య సమితి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య విగ్రహా ఆవిష్కరణను మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్లతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని సత్య ఫంక్షనల్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వచ్చినప్పుడు కురుమలు ఐక్యంగా ఉండి చట్టసభలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. కొంతమంది డబ్బులకు ఆశపడి అమ్ముడు పోవడం సరికాదన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా కురుమలు అంత పోటీలో ఉండలాన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కురుమల సాధనకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.అందరం కలిసి కురుమలు ఆశయ సాధన కృషి చేస్తామన్నారు.అనంతరం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కురుమలకు రాబోయే మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. కురుములను సంచార జాతులుగా గుర్తించడానికి ప్రభుత్వం గుర్తించాలన్నారు. కురుమల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. కురుమల వాణి వినిపించడానికి చట్టసభలో రిజర్వేషన్ తేవాలన్నారు. రాబోయే ఎమ్మెల్సీ స్థానాల్లో కురుమలకు ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలన్నారు. తెలంగాణ 33 జిల్లాలో ఏదో ఒక జిల్లాకు దొడ్డి కొమరయ్య జిల్లా పేరు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం, బిర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ విశాదరన్ మహారాజ్, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్, కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగి నరసింహ, కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ, కురుమ యువ చైతన్య సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు రావుల ఐలయ్య కురుమ,కురుమ యువ చైతన్య సమితి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ కురుమ, కురుమ యువ చైతన్య సమితి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు మందుల సత్యం కురుమ, కేవైసీఎస్ మునుగోడు మండల అధ్యక్షుడు బండారు శ్రీను కురుమ,రాష్ట్ర అడ్వకేట్ స్వామి కురుమ పాల్గొన్నారు.

# ఘనంగా కలకోవగ్రామంలో అయ్యప్పస్వామిపడిపూజ మహెూత్సవం



మునగాల, మేజర్ న్యూస్ : మండలపరిధిలోని కలకోవ జిల్లాపరిషత్ హైస్కూల్ ఆవరణంలో కందిబండ శ్రీను స్వామి (నారికేల) 18వ పడి సందర్భంగావారి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహాపడి పూజ కనుల పండగ సాగింది. అయ్యప్ప ఆటపాటలతో కలకోవలో పార్వసించింది గ్రామంలో భక్తులు అయ్యప్పమాల ధరిం చిన వారి కుటుంబసభ్యులు ప్రజలు వేల సంఖ్యలలో పడిపూజ కార్యక్రమంలో కిక్కిరిసిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అగ్నిగుండంపై అయ్యప్ప స్వాములు నడిసి తమభక్తిని చాటుకున్నారు. నిప్పుకనకలపై అయ్యప్పస్వాములు నడుస్తున్నప్పుడు, భక్తులుప్రజలు కేరింతలుమారుమోగాయి, అగ్నిగుండం తొక్కడం ఎంతో పుణ్యంతో సమానమని అయ్యప్ప స్వాములు తెలిపారు, అగ్నిగుండంలో సుమారు 1500ల మంది స్వాములుపాల్గొన్నారు, అని నిర్వాహకులుతెలిపారు. మహాపడిపూజలో చుట్టుపక్కల గ్రామాలనుండిఅయ్యప్ప స్వాములతో పాటు మహిళా భక్తులుఅధికసంఖ్యలోపాల్గొని, ప్రత్యేకపూజలునిర్వహించి, అనంతరం అయ్యప్పభక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు,ఈకార్యక్రమంలో శ్రీశ్రీశ్రీఇనపకుతికల నరసింహమూర్తి శర్మ,ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలునిర్వహించారు, గానం శ్రీ గజ్జల శీనుస్వామి,కలకోవ గ్రామంలో ఉన్నఅన్ని పార్టీల నాయకులు,కలకోవ అయ్యప్పస్వాములు బృందం, ఈ కార్యక్రమంలో, పురోహితులు వారణాసి భాస్కర్ శర్మ, కలకోవా అయ్యప్పల పీఠం గురుస్వామి మండవ వెంకన్న,గురుస్వాములు కొంపెల్లి వీరబాబు,దొడ్డారపు నాగేశ్వరరావు,గుండు నాగేశ్వరరావు,బెల్లంకొండ చిన్న వెంకన్న, కాసాని బలరాం,గుండు రంగయ్య, చిర్ర వీరభద్రి,చిర్ర వెంకన్న, నాగార్జునపు, శేషయ్య చారి,చంద్రశేఖర్, మాలదారులు తదితరులుపాల్గొన్నారు.